GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 26 -4-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




## నయా ఫాసిస్టు విధానాలపై

# పోరాటం

### బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడితే విద్యార్థి నేతలపై వేటు

### హిందూ..హిందుస్థానీ అంటూ పాఠ్యపుస్తకాలలో మార్పు

- ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు వీపీ సాను
- జనం కోసం ప్రాణమిచ్చేవాడే నిజమైన హీరో
- సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి
- ఖమ్మంలో ప్రారంభమైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు
- ఖమ్మం నగర వీధుల్లో ర్యాలీగా కదం తొక్కిన విద్యార్థులు

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా ప్రతినిధి:** నయా ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ అలుపెరుగని పోరాటం చేస్తుందని ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షులు వీపీ సాను తెలిపారు. హిందూ హిందుస్తానీ అంటూ కేంద్ర ప్రభుత్వం

2లో

## కేసీఆర్ ది ఆశయశుద్ధి

# చిత్తశుద్ధి

### గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం

### కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు

### ఆదివారం వరంగల్ లో జరుగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి

### ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతమధుసూదన్

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం అనగా 27 ఏప్రిల్ న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు భారీగా తరలిరావాలని సూచించారు. శుక్రవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులుతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

## పహాల్గం దాడికి నిరసనగా రాజేంద్రనగర్‌లో క్యాండిల్ ర్యాలీ -అమరులకు నివాళి



**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** గత రెండు రోజుల క్రితం కాశ్మీర్‌లోని పహాల్గం ప్రాంతంలో జరిగిన దారుణ దాడికి నిరసనగా, అమరులైన భారతీయ పౌరులకు నివాళులర్పించే క్రమంలో నేడు సాయంత్రం 5:30 గంటలకు రాజేంద్రనగర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మరియు సాధారణ పౌరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

2లో

# నయా ఫాసిస్టు విధానాలపై పోరాటం

పాఠ్యపుస్తకాల్లో మార్పులు తీసుకొస్తుందని అన్నారు. బీజేపీ, మోడీకి వ్యతిరేకంగా మాట్లాడిన విద్యార్థి నేతలను విద్యాలయాల నుంచి సస్పెన్షన్ చేస్తుందన్నారు. వేలాది మంది కోసం పోరాడేవాడే నిజమైన హీరో అని సినీ నటుడు, అభ్యుదయవాది డాక్టర్ మాదాల రవి అన్నారు. ఖమ్మంలో మూడు రోజులపాటు కొనసాగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదవ మహాసభలు స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రం (సీతారాం ఏచూరి నగర్)లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్. మూర్తి అధ్యక్షతన శుక్రవారం ప్రారంభమయ్యాయి. దీనికి ముందు కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వీపీ సాను మాట్లాడారు. కాశ్మీర్లో పర్యాటకులపై దాడికి భద్రత వైఫల్యమే కారణమని పేర్కొన్నారు. పార్లమెంటు మొదలు పుల్వామా వరకు అనేక చోట్ల ఉగ్రదాడులు జరుగుతున్నాయని, ప్రధానిగా మోడీ, హోం మినిస్టర్ గా అమిత్ షాకు కొనసాగే అర్హత లేదన్నారు. పెహల్ గామ్ లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చారంటే ఇది పూర్తిగా భద్రత వైఫల్యమేనన్నారు. నరేంద్ర మోడీ, బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడారని యూనివర్సిటీ విద్యార్థి నేతలపై వేటు వేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తూ హెచ్ సీయూ భూముల కాజేస్తున్నారన్నారు. విద్యార్థి సమస్యలపై ప్రశ్నించినందుకు విద్యార్థి నేతలపై దేశద్రోహం కేసు నమోదు చేస్తున్నారని తెలిపారు. టీఐఎస్ఎస్ రీసెర్చ్ స్కాలర్ రాందాస్ పై రెండేళ్ల వేటు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. నయా ఉదారవాద విధానాలు పెట్రేగుతున్నాయని చెప్పారు. కశ్మీరీ ప్రజలపై ఆర్ఎస్ఎస్, హిందుత్వ మతోన్మాద శక్తులు దాడి చేస్తున్నాయన్నారు. ఫాసిస్టు, మతోన్మాద విధానాలను రూపుమాపాలని కోరారు.

**పోరాటాలకు ఏకైక మార్గం చైతన్యం: మాదాల రవి**

పోరాటాలకు చైతన్యం ఏకైక మార్గమని సినీ నటుడు, నిర్మాత డాక్టర్ మాదాల రవి అన్నారు. అభ్యుదయ శక్తులు ఐక్యం కావాలని, వామపక్షాలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. పోరాటాల ఖిల్లా ఖమ్మం జిల్లాకు రెడ్ సెల్యూట్ అంటూ ఉపన్యాసాన్ని ప్రారంభించారు. చదువు ఎందుకు? చదువు ఎందుకు?? చదువు ఎందుకురా..??? నలుగురిలో దీపమై నిలిచేందుకు రా..! అంటూ ఉర్రూతలూగించారు. వేలాది మంది



కోసం ప్రాణమిచ్చే వాడు నిజమైన హీరో.. దాస్య శృంఖలాల నుంచి దేశానికి విముక్తి కల్పించిన భగత్ సింగ్, ప్రపంచ విప్లవాన్ని ముందుకు నడిపిన చే గువారా... బడుగు జీవుల కోసం పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నిజమైన హీరోలని వ్యాఖ్యానించారు. ఒక్క రూపాయి కూడా పంచకుండా ఎంపీ, ఎమ్మెల్యేలు ఎప్పుడు ఎన్నికవుతారో ఆరోజే నిజమైన స్వాతంత్రం వచ్చినట్లని పేర్కొన్నారు. కళ కళ కోసం కాదు... కాసుల కోసం కాదు.. సమాజ చైతన్యం కోసమని 'ఎర్రమల్లెలు' పూయించిన మాదాల రంగారావు ప్రజానాట్యమండలి నుంచి వచ్చిన వారేనని చెప్పేందుకు గర్వపడుతున్నానని అన్నారు. ప్రజా కళాకారుడు సమాజానికి పట్టిన జబ్బును వదలగొట్టాలి అని పిలుపునిచ్చారు. పుచ్చలపల్లి సుందరయ్య నేతృత్వంలో గరికపాటి రామ్మోహన్ రావు నిర్మించిన పుట్టిల్లు సినిమా ఈ కోవలోనిది అని చెప్పారు. భగత్ సింగ్ లాంటి మహోన్నత వ్యక్తులు ఇంట్లో పుట్టొద్దనే ... సమాజ ధోరణిలో ఎస్ఎఫ్ఐ మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. శ్రమజీవుల రక్తం నుంచి ఎర్ర జెండా పుట్టింది... ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని స్పష్టం చేశారు. ఏ వ్యవస్థ మారాలన్నా సాంస్కృతిక విప్లవం రావాలని పిలుపునిచ్చారు.

**ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి: టి. నాగరాజు**

విద్యా రంగంతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి. నాగరాజు అన్నారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టులు భర్తీ చేయాలని, రాష్ట్రంలో 1800 పాఠశాలలు ఏకో ఉపాధ్యాయులతో కొనసాగుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో 4 వేల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ చేయాలన్నారు. రాష్ట్రంలో నూతన విద్యా విధానం అమలు కాకుండా అడ్డుకోవాలన్నారు. కొత్త నిర్ణయాలతో పోరాటాలకు వెళ్లాలని ఆహ్వాన సంఘం వైస్ చైర్మన్ ఐవీ రమణారావు, రిసెప్షన్ కమిటీ గౌరవ అధ్యక్షులు రవిమారుత్ సూచించారు. అధ్యయనం కొరవడితే తప్పుడు సమాచారం వ్యాప్తి చెందుతుందని హెచ్చరించారు. అధ్యయనం లేకుంటే సోషల్ మీడియా తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టలేమని అన్నారు. ఈ బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షులు నితీష్ నారాయణ్, విద్యావేత్తలు మువ్వా శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ ఎం.పూజ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, తుడుం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం వీధుల్లో కదంతొక్కుతూ ర్యాలీ..**

ఎస్ఎఫ్ఐ ఐదవ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఖమ్మం నగర వీధుల్లో విద్యార్థులు కదం తొక్కుతూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ సెంటర్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ వైరా రోడ్ మీదుగా మహాసభల ప్రాంగణం భక్త రామదాసు కళాక్షేత్రం వరకు సాగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జెండాలు, భగత్ సింగ్, చే గువారా ప్లకార్డులు, కోలాటం, డప్పు నృత్యాలు, కోయ కళాకారుల రేల నృత్యాలతో ఆద్యంతం ఆకట్టుకునేలా ప్రదర్శన సాగింది. బహిరంగ సభ అనంతరం ఐద్వా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహిళలు భోజనాలు వడ్డించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు మూర్తి జెండా ఆవిష్కరించటంతో మహాసభలు ప్రారంభమయ్యాయి. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు.

# కేసీఆర్ ది ఆశయశుద్ధి చిత్తశుద్ధి

(మొదటి పేజీ తరువాయి)

వారు మాట్లాడారు.ముందుగా జమ్మూ కాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించినవారి కోసం మౌనం పాటించారు. తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పటిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి 25 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుప్పెడు మంది ఉద్యమకారులతో ముందుకుసాగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగిందని చెప్పారు. చిత్తశుద్ధి ఆశయశుద్ధితో గాంధేయ మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని, రాష్ట్రం సిద్ధించాక భారత దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మలచాలని కేసీఆర్ భావించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

**మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్**

పదేళ్ల అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తాము వస్తామని ముందుకు వస్తున్నారని, ఎండల నేపథ్యంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ యువతకు మాత్రమే రావడానికి అవకాశమిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 30 వేలు రావాలని తమకు పైనుంచి ఆదేశాలు వస్తే ఇప్పటికే 40 వేల మంది బహిరంగ సభకు రావడానికి సిద్ధమయ్యారని తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు.. సండ్ర వెంకటవీరయ్య**

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తాలు ఇందిరమ్మ కమిటీలకు అప్పగించారని, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు నడుపుతున్నారని, తప్పుడు పద్ధతుల్లో రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అప్రమత్తమై ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు బానోత్ చంద్రావతి మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం మాజీ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్ కార్పొరేటర్ ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ సీనియర్ నాయకులు ఉద్యమ కారులు ఉప్పల వెంకటరమణ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ భాషబోయిన వీరన్న వేముల వీరయ్య మైనారిటీ నాయకులు తాజుద్దీన్ సీనియర్ నాయకులు అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు ఉద్యమకారులు లింగనబోయిన సతీష్ నాయకులు మంచా నాయక్ బానోత్ రవి జమీల్ షేక్ ఉపేందర్ రెడ్డి ముత్యాల వెంకటప్పారావు సద్దాం షేక్ తదితరులు పాల్గొన్నారు.

## పహల్గాం దాడికి నిరసనగా రాజేంద్రనగర్లో క్యాండిల్ ర్యాలీ - అమరులకు నివాళి

(మొదటి పేజీ తరువాయి)

దేశానికి సేవలందించిన అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికై మౌనంగా దీపం వెలిగించారు. ఈ క్యాండిల్ ర్యాలీని విజయవంతంగా నిర్వహించినవారు. ఈ కార్యక్రమంలో వర్రీ లలిత్, గొడుగు సంజీవ్, బలరాజు, ముదుమాల శ్రీకాంత్, ఏర్పుల కుమార్, ఉమామహేశ్వరి, అనిత, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు వెంకటేష్ , డాక్టర్ అమరేందర్ , జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఎడ్లకాడ సూర్యం, దాసరి రమేష్, మంగళారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేదింట్లో వికసించిన తేజం

**సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో టాపర్ గా నిలిచిన స్టూడెంట్**



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల కేంద్రం నిరుపేద కుటుంబానికి చెందిన పేరబోయిన ధనలక్ష్మి అనే విద్యార్థిని నేలకొండపల్లి సోషల్ వెల్ఫేయిర్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో విద్యనభ్యసించి ఇంటర్ ఎంపీసీ గ్రూప్ లో 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి టాపర్ గా నిలిచింది. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన స్టూడెంట్,తల్లి సూతరి కూలీగా పనిచేస్తూ తన ఇద్దరు కుతుళ్ళను ప్రభుత్వ గురుకులలో చదువించడంతో....తల్లి కష్టం ను అర్థం చేసుకున్న ధనలక్ష్మి చదువులో ముందంజలో రాణించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ రిజల్ట్స్ లో అత్యధిక మార్కులు సాధించిన స్టూడెంట్ ధనలక్ష్మి ని,ఆమె తల్లి ఉమా,తాతా తురక రామచందర్ రావు లను గురుకుల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతి శాలువతో ఘనంగా సత్కరించారు. సత్కార కార్యక్రమంలో లెక్చరర్లు జె.సుధారాణి, పి.ప్రభాకర్,వై.అనూష,దుర్గా పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ లోని పాహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు నిరసన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్, ఐఎస్ఐ లకు తగిన గుణపాఠం చెప్పాలని, అమాయక ప్రజలపై కాల్పులు జరిపి వారి ప్రాణాలను బలిగొనడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో సహా పీకి పారేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలోని మసీదుల ముందు టెర్రరిస్టుల దిష్టిబొమ్మను దహనం చేశారు.

# నేడు కల్వకుర్తిలో "భూభారతి" పై అవగాహన సదస్సు

**తహసిల్దార్ ఇబ్రహీం**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని వాసవి నగర్ పద్మశాలి కళ్యాణ మండపం లో భూ భారతి పోర్టల్ పై శనివారం ఉదయం 10 గంటలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఇబ్రహీం శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్లమెంటు సభ్యులు మల్లురవి, జిల్లా కలక్టర్, అడిషనల్ కలక్టర్ పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. భూ భారతి పోర్టల్ అవగాహన సదస్సుకు రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సందేహాలు నివృత్తి చేసుకోవాలని తహసిల్దార్ సూచించారు.

# ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలి

**కార్పస్ ఫండ్ ను రు.500 కోట్లకు పెంచాలి**

**చనిపోయిన న్యాయవాదులకు రు.10 లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వాలి**

**ఐలు జిల్లా అధ్యక్షులు, జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్**



**భువనగిరి, ఏప్రిల్ 25(క్రైమ్ మిర్రర్):** ఎన్రోల్ అయిన న్యాయవాదులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, కార్పస్ ఫండ్ ను రూ.500 కోట్లకు పెంచాలని, చనిపోయిన న్యాయవాదులకు రు.10 లక్షల డెత్ బెనిఫిట్ ఇవ్వాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) జిల్లా అధ్యక్షులు, యాదాద్రి భువనగిరి జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఐలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భువనగిరిలో న్యాయవాదుల సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం నుంచి రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని " సంతకాల సేకరణ " కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2019 జూన్ వరకు మాత్రమే హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులు జారీ చేశారని ఆ తర్వాత వేలాది మంది న్యాయవాదులు ఎన్రోల్ అయినప్పటికీ వారికి కార్డులు జారీ చేయలేదని అన్నారు. కార్డులు ఉన్నవారు కూడా ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ ట్రస్టులో రూ. 100 కోట్లు కార్పస్ పండుపై వచ్చే వడ్డీని హెల్త్ కార్డులకు కేటాయిస్తున్నారని, చనిపోయిన వారి పేరున కూడా ట్రస్టు ప్రీమియం చెల్లించడంతో ఇన్సూరెన్స్ కంపెనీలు లాభాలు పొందుతున్నాయని న్యాయవాదులు మాత్రం నష్టపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వము బార్ కౌన్సిల్ నుంచి ట్రస్ట్ ప్రతి సంవత్సరము న్యాయవాదులుగా కొనసాగుతున్న జాబితాను తెప్పించుకొని ప్రీమియం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రూ.2 లక్షల మాత్రమే ఉన్న బీమా సౌకర్యం వైద్య ఖర్చులు కూడా సరిపోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బీమాను రు.10 లక్షలకు పెంచాలని కోరారు. న్యాయవాదుల తల్లిదండ్రులకు హెల్త్ కార్డుల సౌకర్యం లేనందున వెంటనే వారందరికీ సౌకర్యం కల్పించాలని సూచించారు. హెల్త్ కార్డుల ద్వారా చాలా రకాలైన జబ్బులకు వైద్యం అందడం లేదని ప్రసవంతో పాటు అన్ని రకాల చికిత్సలు హెల్త్ కార్డు ద్వారా అందించాలని డిమాండ్ చేశారు. వివిధ కారణాలతో, అనారోగ్యంతో చనిపోతున్న న్యాయవాదులకు రు. 10 లక్షల డెప్ బెనిఫిట్స్ను అందజేయాలని కోరారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వృద్ధ అడ్వకేట్ లకు నెల నెల 15 వేల రూపాయల పెన్షన్ ఇస్తున్నారని అక్కడ ఇచ్చిన విధంగానే మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని కుమార్ డిమాండ్ చేశారు. ఇంకా న్యాయవాదులు ఎదురుకుంటున్న సమస్యలన్నింటినీ ప్రభుత్వము పరిష్కరించాలని, సమస్యల పరిష్కారం కోసం న్యాయవాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.వి. గౌడ్, సీనియర్ న్యాయవాదులు పి. లింగారెడ్డి, జూకంటి రవీందర్, నాయక్ రమేష్, గోద వెంకటేశ్వర్లు, గుజ్జల గోపాల్ రెడ్డి, వారాల నర్సిరెడ్డి, నరసింహ యాదవ్, బార్ కోశాధికారి ఎం.చంద్రశేఖర్ రెడ్డి, ఐలు జిల్లా నాయకులు చింతల రాజశేఖర్ రెడ్డి, సీస శ్రీను, జిట్ట భాస్కర్ రెడ్డి, యండి. నేహాల్, చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# యశోద హాస్పిటల్ లో అరుదైన వైద్య చికిత్స



**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ):** ఖమ్మం : స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ డాక్టర్ విశ్వేశ్వరరావు బాల సుబ్రహ్మణ్యం ట ఎండీ , డిఎన్ బి , డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ , ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మెడలిస్ట్ , ఫెలోషిప్ ఇన్ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ మలేషియా ఈ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్ . ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుంది . అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు . ఇది చాలా అడ్వాన్స్ . కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది . కోటిలో ఒకరికి అలా వస్తదని అన్నారు . దీనిని శరీరం ఐడెంటి చేయలేదు . చాలామంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ , లంగ్స్ ప్రాబ్లం , టీబి అని అనుకుంటారు . కానీ ఇది అలాంటిది కాదు . సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్షన్ శాతం తగ్గి మెంతిలేటర్ పై ఉంటాడు . ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు , మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు .

# 27న 'మాడల్' ప్రవేశ పరీక్ష

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** తెలంగాణ మాడల్ స్కూల్స్‌లో సీట్ల భర్తీకి ఈ నెల 27వ తేదీ ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లును %వశ్రీఖఅస్త్రుఖుఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవాలని డీఈఓ పేర్కొన్నారు. 27న ఉదయం 10 గంటల నుంచి12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతుల్లో ప్రవేశాలకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వెల్దండ మోడల్ స్కూల్, కోడేరు మోడల్ స్కూల్ లోనే పరీక్ష కేంద్రాలను జరిగిందని తెలిపారు. మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షల సమయం కంటే అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు హాజరు కావాలని డిఇఓ తెలిపారు.

# ఉదయం నుంచే భానుడి ప్రతాపం'

- రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల
- గతం మూడు గరిష్టంగా 45 డిగ్రీల నమోదు
- ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** రాష్ట్రంలో భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఇటీవల అకాల వర్షాలతో కాస్త బ్రేక్ ఇచ్చినా.. తిరిగి ప్రతాపం చూపుతున్నాడు. మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిప్పుల కుంపటిని తలపిస్తున్నది.

**పెండ్లిళ్ల సీజన్ కాగా..**

ఉదయం పదకొండు ముండి సాయంత్రం రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారి అప్రకటిత కర్ఫ్యూను తలపింస్తోంది, కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణం సాగించాల్సి వచ్చింది. ఇక ప్రస్తుతం పెండ్లిళ్ల సీజన్ కాగా, దగ్గరి బంధువులు తప్ప ఎవరూ వెళ్లడం లేదు. వివాహ వేదికలు వెలవెలబోతున్నాయి. ప్రజలు ఉక్కపోత నుంచి ఉపశమనం పొందేందుకు కూలర్లు.. ఏసీలను విపరీతంగా వినియోగిస్తున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే మే.. నెలలో సూర్య ప్రతాపం ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు.

**జాగ్రత్తగా ఉండాలి..**

ఎండలు ముదిరాయి. వడగాల్పులు వీస్తున్నాయి. ఎండలో ఎకువ సమయం గడిపేవారు వడదెబ్బ బారినపడకుండా కనీస జాగ్రత్తలు తీసుకోవాలి. నూలు దుస్తులు ధరించాలి. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగును ఉపయోగించాలి. ఎక్కవ సమయం నీడ ప్రదేశాల్లో ఉండేలా చూసుకోవాలి. మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకుంటే వడదెబ్బ భారీ నుంచి తప్పించుకునే అవకాశం ఉంది. వడదెబ్బ లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని వైద్యశాలకు వెళ్లాలి.



**డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ ఆఫీసర్**

**వెదర్ అలర్ట్..**

తెలంగాణలో రాగాల 4 రోజుల్లో వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణముతో పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు క్రముముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ పెరిగే అవకాశముంది తర్వాత స్వల్పంగా తగ్గే అవకాశముంది.

# ఈనెల 27న జరిగే చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్ని పురస్కరించుకొని, ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించే కార్యక్రమాల్లో భాగంగా ఎల్ బి నగర్ నియోజకవర్గంలోని చైతన్యపురి డివిజన్‌లోనీ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో శు క్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో జెండా పండగను ఘనంగా నిర్వహించారు. ఈ జెండా పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్ బి నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పద్నాలుగేళ్లు ఉద్యమం, పదేళ్లు ప్రభుత్వంలో.. ఇప్పుడు ఏడాదిన్నరగా ప్రతిప క్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ తెలంగాణ పక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కొత్తపేట, చైతన్యపురి మాజీ కార్పొరేటర్లు సాగర్ రెడ్డి, విటల్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ తోట మహేష్ యాదవ్, మహిళా ప్రెసిడెంట్ నాగలక్ష్మి, చంద్రశేఖర్, ఫణిగిరి కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, రవి యాదవ్, కడియం మోహన్, ప్రవీణ్ కుమార్, సాయినాథ్ రాజ్, సాయి యాదవ్, సుబ్బు, సుధాకర్, తరుణ్, పవన్, గణేష్, వల్లీ, ఆసిఫ్, శ్రీహరి, పవన్, నరేష్, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, యువత తదితరులు పాల్గొన్నారు. శంకర్ పల్లి జంగా రెడ్డి




# కాళేశ్వరం కాలువ నిర్మాణానికి గ్రామసభలు

**భూసేకరకై రైతులతో సంప్రదింపులు**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కెనాల్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా నడుస్తుంది దీనికి సంబంధించి పలు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతులను సమన్వయపరిచే ప్రక్రియలో అధికారులు నిమగ్నమయ్యారు. కాలేశ్వరం కాల్వ నిర్మాణానికి పరిహారం ప్రకటించకుండా భూములు ఇవ్వమని తేల్చి చెప్పేస్తున్నారు. ఇదే క్రమంలో మహదేవ్పూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో మహాదేవపూర్ తాసిల్దార్ ఆధ్వర్యంలో గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంబటిపల్లి గ్రామానికి చెందిన 12.5 ఎకరాలు భూమి,మేడిగడ్డ శివారులోని 3.5 ఎకరాల భూమి భూమి గల రైతులతో సంప్రదింపులు చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంట ఇరిగేషన్ ఏఈ, ఆర్ ఐ, సీనియర్ అసిస్టెంట్ మరియూ గ్రామపంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# కేటీఆర్ ను కలిసిన ఉప్పల వెంకటేశ్



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ శుక్రవారం హైదరాబాద్ నందినినగర్ లోని కేటీఆర్ నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 27వ తేదీన వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ గురించి వాళ్లు సూచనలు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో కేటీఆర్ డి సి సి బి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్, ఓరుగంటి వెంకట్ రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బుచ్చిబాబు, వంశీ తదితరులు ఉన్నారు.

# జిల్లాలో ఓపెన్ స్కూల్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి

- డిఇఓ రమేష్ కుమార్

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలో టి.ఓ.యస్.యస్ ఓపెన్ స్కూల్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ పరీక్షలను డిఇఓ రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓపెన్ స్కూల్ టెన్త్ క్లాస్ విద్యార్థుల పరీక్షలకు జిల్లాలో నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ నాలుగు పరీక్షా కేంద్రాలలో మొత్తం 380 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని డీఈవో తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు జరిగిన పరీక్షలకు 4 పరీక్షా కేంద్రాలలో 804 మంది విద్యార్థులు హాజరయ్యారని చెప్పారు. జిల్లాలో ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. పరీక్షల నిర్వహణను జిల్లా ఓపెన్ స్కూల్ అధికారి శివ ప్రసాద్ పర్యవేక్షణ చేశారు.



# బడ్జెట్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

- ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి




**భువనగిరి టౌన్ క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లాలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వివేర హోటల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి, కోశాధికారి జె. శ్రీనివాసరావు, నారాయణ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బడ్జెట్ స్కూల్ సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదవ తరగతి ఫలితాలు మార్కుల విధానం కాకుండా గ్రేడింగ్ విధానంలోనే ప్రకటించాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి మరలా నిర్ణయం తీసుకొని కోరారు. బడ్జెట్ స్కూల్ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు లైఫ్ ఇన్సూరెన్స్ విధానాన్ని తీసుకురావాలని తీసుకురావాలని రాష్ట్ర కమిటీ తీర్మానం చేసింది. అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా బి -స్మార్ట్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా మిర్యాల దుర్గాప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా చిట్టి బాబు కోశాధికారిగా ప్రభాకర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ బసవ రెడ్డి జాయింట్ సెక్రటరీగా కోణార్క్ రావు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు డిగ్రీ కళాశాల రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి,ప్రైవేట్ జూనియర్ కళాశాల అసోసియేటెడ్ ప్రెసిడెంట్ మల్లేశం, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కోశాధికారి ప్రవీణ్,వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు, ప్రిన్సిపాల్, యజమానులు కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## బ్యాండ్ కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్న ఈవెంట్ ఆర్గనైజర్స్



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 25 క్రైమ్ మిర్రర్:** డీజే లతో బ్యాండ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని సాంకేతికత పెరిగిపోతున్న ఈ కాలంలో శుభకార్యాలైన ఫంక్షన్లో సభలు సమావేశాల్లో డప్పులు మంగళ వాయిద్యాలు బ్యాండ్ బృందాల అవసరం లేకుండా ఈవెంట్ ఆర్గనైజర్లు అతి శక్తివంతమైన డీజేలను ఉపయోగిస్తూ బ్యాండ్ కార్మికుల కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారాని శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్ లో బ్యాండ్ కార్మికులు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుభకార్యాలకు ఫంక్షన్లకు ఈవెంట్ ఆర్గనైజర్ లను ఆశ్రయిస్తూ వారు నిర్వాహకులను ఆకర్షించడానికి పవర్ఫుల్ టూ పిన్ ఫోర్ పిన్ డీజే లను వాడుతూ ప్రజలను ఆకర్షిస్తు శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని అన్నారు. డీజేలో మ్యూజిక్ మోజులో డాన్సులు చేస్తూ యువకులు ఎందరో గుండెపోటుతో మరణించడం కూడా జరుగుతుందని చెప్పారు. ఈ డీజేల ఉపయోగంతో బ్యాండ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఉపాధి లేకపోవడంతో తీసుకువచ్చిన అప్పులను తీర్చలేక కుటుంబాన్ని పోషించలేక మానసికంగా కృంగిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మందమర్రి ఏరియా బ్యాండ్ కార్మికులమందరం ఒక అసోసియేషన్ గా ఏర్పడినామని మా హక్కులు సాధించడానికి పోరాటం చేస్తామని తెలిపారు. డీజే లను ప్రభుత్వ అధికారులు నిషేధించాలని పర్మిషన్ ఇవ్వరాదని మేము అందరం కలిసి అధికారులను ప్రజాప్రతినిధులను మీడియా వారిని వేడుకుంటున్నామని సూచించారు. ఈ కార్యక్రమంలో మ్యూజికల్ బ్యాండ్ మందమర్రి అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తాజుద్దీన్ బాబా, కోశాధికారిఎండి అక్బర్ బాషా, ఎండి సలాం, సహాయ కార్యదర్శి వినోద్, సాయి కృష్ణ, చోటు మియా, పడగల అఖిల్ ,ఎండి సుకూర్, ఎండి అబ్బల్, శశిధర్, దుర్గం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ పోటీలు



**మందమర్రి టౌన్ ఏప్రిల్ 25 క్రైమ్ మిర్రర్:** రాష్ట్రస్థాయి 54వ సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను ఈనెల 28,29,30 తేదీలలో మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్నట్లు హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కనపర్తి రమేష్ శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సౌజన్యంతో సింగరేణి హై స్కూల్ మైదానంలో నిర్వహించే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్స్ షిప్ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి 20 మంది క్రీడాకారుల చొప్పున 200 మంది పోటీల్లో పాల్గొనను న్నారని అదనంగా 50 మంది క్రీడల శిక్షకులు సిబ్బంది హాజరు అవుతారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తరఫున 20 మంది సీనియర్ మహిళా క్రీడాకారులను ఎంపిక చేసి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని సూచించారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలకు సింగరేణి సంస్థ అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని అందుకు సంస్థ యాజమాన్యానికి జనరల్ మేనేజర్ దేవేందర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ క్రీడలను ముందుండి నడిపేందుకు జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు గోనే శ్యాంసుందర్రావు అసోసియేషన్ చైర్మన్ సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు లు ఉంటారని వారి ఆధ్వర్యంలోనే ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో విజేతలు గుజరాత్ లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరఫున ప్రాతినిథ్యం వహిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి అలుగువెల్లి రమేష్ రెడ్డి,కోచ్ సొనార్కర్ అరవింద్,ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య,ఆర్గనైజింగ్ మెంబర్ కర్ర మహేందర్ రెడ్డి, ఎగ్గటి రాజేశ్వర్ రాజమౌళిలు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాశకు వెళ్లి నష్టపోకండి...

- కల్వకుర్తి సిఐ నాగార్జున



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** అధిక వడ్డీలకు ఆశపడి నష్టపోవద్దని కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి సూచించారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని మార్కెట్ ప్రాంగణంలో కారు డ్రైవర్లకు, హమాలీలకు సైబర్ నేరాలపై అధిక వడ్డీల పై వచ్చే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. ఆన్లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు ఆధార్ కార్డు నెంబర్, ఓటిపి, బ్యాంక్ వివరాలు చెప్పొద్దని సూచించారు.

## కొనుగోలు కేంద్రాలలో రైతులకు మద్దతు ధర

- పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** రైతులు ప్రభుత్వ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ అందించే మద్దతు ధరను పొందాలని పీఏసీఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బిక్క హేమ్లాతండాలో ఏర్పాటుచేసిన ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యంలో తాలు, చెత్తాచెదారం, మట్టి పెళ్ళలు లేకుండా శుభ్రం చేసి కేంద్రానికి తీసుకువస్తే ప్రభుత్వం ప్రకటించిన మద్దతు వస్తుందని ఏ గ్రేడ్ రూ. 2320, సాధారణకు రూ. 2300ను పొందవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎల్ సాయి ప్రసాద్, సెర్ప్ సరస్వతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి, నాయకులు పాతులోతు దామోదర్ నాయక్, లకుపతి, పాతులోతూ వీరన్న, జి. వెంకన్న, బాల్సింగ్, జలంధర్ నాయక్, పి బాల్య, పంతుల, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక



**నూతనకల్(క్రైమ్ మిర్రర్):** లైన్స్ క్లబ్ (2025 – 2026)నవత్సరానికి మండల నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులు గా బందు కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా నాగం సుధీర్ రెడ్డి కోశాధికారిగా రవీందర్ ఉపాధ్యక్షులుగా సాదు రామకృష్ణారెడ్డి షేక్ యాకుబ్ అలీ జాయింట్ సెక్రటరీగా మెంబర్ షిప్ కోన గంగరాజు ఎల్సిఐఎఫ్ కో- ఆర్డినర్ ఏలేటి నారాయణరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ చైర్మన్ గా సాబాది వెంకటరెడ్డి, బోర్డు ఆఫ్ డైరెక్టర్ షేక్ నాగుల్ మీరా ఎన్నికైనారు. పరిశీలకులుగా నారాయణరెడ్డి, వెంకటరెడ్డి,నాగుల్ మీరా వ్యవహరించినారు.

# సౌకర్యాలకు భేష్ నల్లగొండ జైల్- డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):-**నల్గొండ జిల్లా జైలులో ఖైదీలకు అన్ని వసతులతో పాటు, జైలు పరిశుభ్రంగా ఉందని, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ జస్టిస్ షమీం అక్తర్ అన్నారు.. ఒకరోజు నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా, శుక్రవారం అయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని జిల్లా జైలును ఆయన సందర్శించారు.. జైలులోని అన్ని బ్యారక్స్ ను, వంటగదిని, ఖైదీలకు పెట్టే ఆహార పదార్థాలను, భోజనాలను పరిశీలించారు. అంతేకాక ఖైదీలతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.. అనంతరం జైలు బయట మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, నల్లగొండ జిల్లా జైలులో సుమారు 177 మంది ఖైదీలు ఉన్నారని, అందులో 21 మంది మహిళా ఖైదీలు ఉన్నట్లుగా తెలిపారు. జైలులో సౌకర్యాలను, అన్ని బ్యారక్ లను పరిశీలించానని, అధికారుల ప్రవర్తన, సౌకర్యాలు, తదితర వివరాల గురించి, నేరుగా ఖైదీలతో మాట్లాడి తెలుసుకున్నానని, జిల్లా జైలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, నిబంధనల ప్రకారం ఖైదీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ముఖ్యంగా ఖైదీలకు భోజనం, ఇతర సౌకర్యాలు బాగున్నాయని ,వంటగది కూడా బాగుందని, జైలులోఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఖైదీల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేవన్నారు. ఖైదీలలో కొంతమంది నైపుణ్యం కలిగిన వారు ఉన్నారని, నియమ, నిబంధనల ప్రకారం జిల్లా జైలును బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు జిల్లా జైలు సూపరింటెండెంట్ ప్రమోద్ జైలులో ఖైదీల వివరాలను, సౌకర్యాలను, తదితర వివరాలను వెంట ఉండి తెలియజేశారు. ఖైదీల సంక్షేమంలో భాగంగా వారి కోసం చేపట్టే కార్యక్రమాలను వివరించారు వీరితో పాటు జిల్లా జైలర్ బాలకృష్ణ ఉన్నారు. అంతకుముందు ఆర్అండ్బి అతిథి గృహం వద్ద, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ కు నల్గొండ ఆర్డీవో వై.అశోక్





రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్, డిఎస్పి శివరాంరెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, తదితరులు పూల మొక్కలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో ధాన్యం కొనుగోలు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న సేవలు, సంక్షేమ హాస్టల్ల ద్వారా అందిస్తున్న సేవలు, ఇతర కార్యక్రమాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు..



# యువత స్వయం ఉపాధితో ఎదగాలి : పసునూరి బిక్షపతి చారి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నేటి యువత ప్రభుత్వం ఉద్యోగాల కోసం వేచి చూడకుండా స్వయం ఉపాధి వైపు ఆసక్తి కనబరిచి సొంత వ్యాపారంతో ఆర్థికంగా ఎదగాలని మాజీ కార్పొరేటర్ మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి తెలిపారు. చెరిపెల్లి కుమార్ శోభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి పేపర్ ప్లేట్స్ మరియు గ్లాసెస్ తయారు చేసే షాప్ నీ బిజెపి అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా సొంతగా పరిశ్రమ నెలకొల్పి ఉపాధి కల్పించుకోవడం ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం కుమార్ దంపతులు కార్పొరేటర్ కి కాలనీ అధ్యక్షుడికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ, కాలనీ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్, కాలనీ జాయింట్ సెక్రటరీ సురేష్, ఉపాధ్యక్షుడు బొమ్మని శీను, సత్తయ్య, కలకొండ శ్రీనివాస్ చారి, సంపత్, విష్ణు, సత్తి కాలనీ వాసులు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# అజ్జమర్రి లొ సీసీ రోడ్లు ఏర్పాట్లు

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 25:** నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలప్ చెడ్ మండలం అజ్జమర్రి గ్రామంలొ సీసీ రోడ్లు నిర్మాణం చెయ్యడం జరిగింది. దేవుల పల్లి శేఖర్ ఇంటి నుండి ఇరిగిపల్లి హనుమంతు ఇంటి వరకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలు. సురేందర్ రెడ్డి ఇంటి నుండి ఎస్సీ కాలనీ వరకు రూ.8 లక్షలు. ఎస్డీఎఫ్ నిధులతొ చెన్న రెడ్డి ఇంటి నుండి విఠల్ రెడ్డి ఇంటి వరకు సీసీ రోడ్డు మరియు అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజీ రెడ్డి సహకారంతొ మరియు మాజీ సర్పంచ్ పరశురాం రెడ్డి సహకారంతో పనులు పూర్తి చెయ్యడం జరిగింది. ఎస్సీ కాలనీ నుండి రింగు వరకు 400 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఆవుల రాజీ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలో ఆ పని కూడ పూర్తి చేస్తామని చెప్పారు.



# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపంద చర్య : చిగిరింత పారిజాత నరసింహారెడ్డి




**ఉగ్రవాదుల దాడిని అంతా ముక్తకంఠంతో ఖండించాలి : వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి**

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) జమ్ము కాశ్మీర్ రాష్ట్రంలోని పహల్గం ప్రాంతంలో హిందు పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన కిరాతక దాడిలో ప్రాణాలు కోల్పోవడం పట్ల బాలాపూర్ గ్రామ ప్రజలు తీవ్రంగా ఖండించారు. ఈ దారుణ ఘటనకు నిరసనగా బాలాపూర్ వేణుగోపాల స్వామి దేవాలయం నుండి గణేష్ చౌక్ వరకు బాలాపూర్ గ్రామ ప్రజలు శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఉగ్రవాదంపై ఘాటుగా స్పందించారు. దేశాన్ని విడదీసే కుట్రలకు తలవంచే ప్రసక్తే లేదని ఉగ్రవాదాన్ని జాతీయ ఐక్యతతో సమూలంగా నిర్మూలించాలని అన్నారు. ఈ సందర్భంగా అమాయకుల ప్రాణాలు బలిగొన్న ఈ దాడిని గ్రామస్తులు ఖండిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. భద్రత బలగాల పోరాటానికి మద్దతు నిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ నివాసులు మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి, బిజెపి నాయకులు కోలన్ శంకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఎర్ర మహేశ్వరి జైహింద్, బండారి మనోహర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు వంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి, తిమ్మని గిరీష్, బాలాపూర్ నాయకులు అంజా బాలరాజ్, ఇక్కే శ్రీనివాస్, కృష్ణమరాజ గౌడ్, నరేందర్, నాగేష్, కొండల్, శివకుమార్, అరవింద్, యాదగిరి, నరేష్, సందీప్, చందు, మరియు బాలాపూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లకు విద్యుత్ మీటర్లు బిగించాలని వినతి

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలో గల డబుల్ బెడ్ రూమ్ లకు విద్యుత్ మీటర్లు బిగించాలని శుక్రవారం విద్యుత్ శాఖ ఏడి శంకరయ్య కు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల డెవలప్మెంట్ సొసైటీ సభ్యులు వినతి పత్రం అందజేశారు. కల్వకుర్తిలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు పట్టా సర్టిఫికెట్లు గత ఫిబ్రవరి నెలలో 12వ తారీఖున ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎమ్మెల్యే విద్యుత్ మీటర్లు నాలుగు రోజుల్లో ఫిట్ చేయాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు విద్యుత్ మీటర్లు అమలు చేయలేదని.. ఎప్పుడు అడిగినా వారంలో పూర్తవుతుందని అధికారులు తెలియజేస్తున్నారని డబుల్ బెడ్ రూమ్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. విద్యుత్ మీటర్లు అమర్చకపోవడం వల్ల చాలామంది ఇంకా ఇండ్లలోకి రావడం లేదని, కొంతమంది వైర్లకు కొండ్లు తగిలించుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. కొంతమంది మైనర్ రిపైర్స్ చేయించుకుంటున్నారని బయట కిరాయిలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటూ విద్యుత్ మీటర్ల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే డబుల్ బెడ్ రూమ్ లకు విద్యుత్ మీటర్లు బిగించి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి. నరసింహ, ఉపాధ్యక్షురాలు



కృష్ణవేణి వెంకటాచారి, సహా కార్యదర్శి సాయిబాబు, పద్మ, కోశాధికారి శ్రీనివాసులు, నాయకులు చంద్రయ్య, సుభాన్, సిరాజ్, కిరణ్ చారి, వెంకటేష్, వినయ్, చంద్రమౌళి, చారి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి రాకుండ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి..!

- విකారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!
- సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం...!

**క్రైమ్ మిర్రర్/ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులు ఆదేశించారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక కార్యాచరణతో ప్రణాళికబద్ధంగా సమస్యలను అధిగమించాలన్నారు. నీటి సరఫరాకు సంబంధించి పైపుల మరమ్మత్తుల పనులు. బోర్ల నుండి నీటిని సరఫరా చేసేందుకు వీలుగా బోరు మోటార్ల కొనుగోలు తదితర పనులు చేపట్టాలని కలెక్టర్ అధికార సూచించారు.బోర్ల వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలకు కూడా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో నీటి సరఫరా విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన స్థానిక వనరులను




కూడా ఉపయోగించుకోవాలని, దీనికి సంబంధించి కావలసిన నిధులను మంజూరు చేస్తానని అన్నారు.బోర్ల ద్వారా నీటి నిల్వ నిమిత్తం నిరుపయోగంగా ఉన్న పాత ఓహెచ్ఎస్ఆర్ లను కూడా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, సిపిఓ వెంకటేశ్వర్లు,మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవి, చల్మా రెడ్డి,డిఇ లు పాల్గొన్నారు.

## భూగర్భ గనులను పెంచి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలి

**మందమర్రి ఏప్రిల్ 25 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డప్పు రవికుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ పిండి రమేష్ శుక్రవారం విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. పట్టణంలో ఇప్పటికీ 170 ఆక్ట్ అమల్లో ఉందని దీంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని తద్వారా పట్టణ అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. సత్వరమే ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సింగరేణిలో ఓపెన్ కాస్టు తగ్గించి



భూగర్భ గనులను పెంచాలని తద్వారా నిరుద్యోగం తగ్గి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆర్పిఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు.కాశ్మీర్ పహెల్గంలో జరిగిన ఉగ్ర దాడిని ఆర్పిఐ తీవ్రంగా ఖండిస్తుందని ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని చెప్పారు. ప్రజా సమస్యలపై ఆర్పిఐ పార్టీ ప్రభుత్వ సంస్థలతో ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని సమస్యల పరిష్కారంలో ఆర్.పి.ఐ సభ్యుల ప్రజల సహకారం అవసరం ఉంటుందని తెలియజేశా.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పరిగొమ్మల ప్రేమలత, సీనియర్ నాయకులు రేణిగుంట్ల శ్యాంసుందర్, గుడికందుల తిరుపతి, రహమత్ ఖాన్, పులిపాక శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, గరిగ వెంకటేశ్వర్లు, లక్కాకుల శ్రీనివాస్, కన్నూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శభాష్ నాయక...!

- గాలివాన బీభత్సం..రహదారిపై పడ్డ భారీ వృక్షాలు...
- యావపూర్ గ్రామానికి రాకపోకల అంతరాయం...!
- జేసీబీతో రహదారిపై పడ్డ వృక్షాలను తొలగించిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్...!
- అభినందించిన కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు...!

**క్రైమ్ మిర్రర్ / వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం గురువారం పడడంతో నవాబుపేట మండలం యావపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై వృక్షాలు విరిగిపడ్డాయి.రోడ్డుపై చెట్లు విరిగిపడడంతో గ్రామానికి రాకపోకలకు అంతరాయం ఏర్పడి సమస్యగా మారింది. ఈ సమస్యను యావపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ జేసీబీ పెట్టించి రోడ్డుపై పడిన వృక్షాలను తొలగించారు.దీంతో రాకపోకల సమస్యలు తీరి సమస్య పరిష్కారం అయింది. రోడ్డుపై పడ్డ వృక్షాలను తొలగించేందుకు ముందుకు వచ్చిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మణ్ ను మండల నాయకులు,యావపూర్ గ్రామస్తులు అభినందించారు.

## ఫ్లైఓవర్ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):-** రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలకై పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై నిర్మిస్తున్న, ఫ్లైఓవర్ వద్ద పనులను పరిశీలించి, రహదారి పైన వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా, సురక్షితంగా, సులువుగా గమ్యం చేరే విధంగా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.. పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఎన్.హెచ్ఎఐ, మునిసిపల్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ నిర్మాణం పూర్తి కావడంతో చాలా సమస్యలు తీరుతాయని ఎస్పీ అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, చిట్యాల సీఐ నాగరాజు, ఎస్ఐ ధర్మా తదితరులు పాల్గొన్నారు.



# బోర్ మోటర్ల చోరీ ఆరుగురు అరెస్ట్- డిఎస్పీ శివరాం రెడ్డి.

**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):-** వ్యవసాయ భూముల వద్ద బోర్ మోటార్ చోరీలకు పాల్పడుతున్న నిందితులను నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు.. నల్గొండ డిఎస్పీ కె.శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, మాగి నాగరాజు, సుద్దాల నర్సింహ, బకరం శేఖర్, భాషపాక సైదులు, నల్లమాద లింగయ్య, భాషపాక లింగయ్యలపై సెక్షన్ 303(2) ప్రకారం వీరిపై నార్కెట్ పల్లి పోలీసు స్టేషన్ లో అయిదు, కట్టంగూర్ లో పోలీసు స్టేషన్ లో మూడు కేసుల చొప్పున కేసులు నమోదైనట్లు వివరించారు.. నల్లగొండ జిల్లాలో వ్యవసాయ భూముల వద్ద బోరు మోటార్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో, నల్లగొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేసి, అందులో భాగంగా శుక్రవారం ఉదయం సుమారు 06 గంటల ప్రాంతంలో పక్కా సమాచారంతో, నార్కెట్ పల్లి పోలీసులు అమ్మనబోలు రోడ్, నార్కెట్ పల్లి వద్దకి చేరుకోగా, అక్కడ రెండు మోటార్ బైక్ ల మీద అనుమానాస్పదంగా వున్న నలుగురిలో, ఒకరైన మాగి నాగరాజును విచారించగా, అతని గ్రామం అయిన షాపల్లి(నార్కట్ పల్లి)లోని పైన తెలిపిన తన స్నేహితులు కలిసి రాత్రి, పట్ట పగలు రెక్కీ చేసి గత నాలుగు సంవత్సరాల నుండి వ్యవసాయ భూముల వద్ద బోరు మోటార్ల చోరీలకి పాల్పడుతున్నామని తెలిపారు.. మాగి నాగరాజు, తన స్నేహితులు కలిసి ఏప్రిల్ 9న రాత్రి సమయంలో షాపల్లి గ్రామ శివారులో, కన్నెబోయిన శ్రీను వ్యవసాయ పొలం వద్ద బోర్ మోటార్ ని చోరీ చేశారని, వీరిని ఈ కేసులో భాగంగా విచారించగా గత నాలుగు సంవత్సరాల నుండి షాపల్లి, నారెగూడెం, తొండల్వాయి, నక్కలపల్లి, ఈదులూరు, నార్కెట్ పల్లి, కట్టంగూర్ మండలాలలో వివిధ గ్రామములలో గల, వ్యవసాయ భూముల వద్ద బోరు మోటార్ దొంగతనాలకి పాల్పడుతున్నామని నేరస్థులు ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 9.60 లక్షల విలువ గల 24 బోరు మోటర్లు, హొండా ఆక్టివ స్కూటీ %టూ05జు%1870, హొండా షైన్ %టూ05జూూ%8354 గల రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. నేరస్తులు చెడు వ్యసనాలకు అలవాటు పడి, సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో, తాము అనుకున్న పథకం ప్రకారం వ్యవసాయ భూముల వద్ద బోరు మోటార్ చోరీలకు పాల్పడుతున్నారు. ఇట్టి నేరస్తులను పట్టుకోవడంలో నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో, నార్కెట్ పల్లి సిఐ నాగరాజు ఆధ్వర్యములో, నార్కెట్ పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాము, కానిస్టేబుల్స్ గిరిబాబు, సత్యానారాయణ, శివ శంకర్, తిరుమల్, ఇతర సిబ్బంది సహకారముతో నేరస్థులను పట్టుకున్నారు. ఇట్టి నేరస్థులను పట్టుకోవడంలో ప్రతిభ కనభర్చిన సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినంధిచినారు.





# పాఠశాల కు పూర్వ విద్యార్థి దాతృత్వం



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషద్ సెకండరీ పాఠశాలకు పూర్వ విద్యార్థి స్వర్గం అనిల్ తమ పాఠశాల పై మక్కువతో అడగగానే సుమారు 30,000 విలువగల ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ మిషను ను పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి లచ్చయ్య కు అందజేసినారు. ఈ కార్యక్రమానికి తమ కు పాఠాలు బోధించిన ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, లక్ష్మారెడ్డి, సతీష్ బాబు,వీరన్న, లచ్చయ్య, రమేష్, రాజేశం, నాగేశ్వర్,ప్రభాకర్ హాజరైనారు. పూర్వ 2013 -14 బ్యాచ్ కు చెందిన విద్యార్థులు అనిల్, మల్లిఖార్జున్, సాయితేజ, సాయిచందు, పవన్, గణేష్ పాల్గొని తమ అపూర్వ సమ్మేనాలాన్ని ఆనందంగా జరుపుకున్నారు.

# అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా ర్యాలీ

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** అంతర్జాతీయ మలేరియా డే సందర్భంగా ఆరోగ్య సిబ్బంది శుక్రవారం మండల కేంద్రములో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ లిఖిత్ మాట్లాడుతూ మలేరియా జబ్బును హాని కలిగించే ఆడ అనఫిలేస్ దోమలు మన ఇంటి పరిసరాల నీటి స్థావరాలలో పెరిగి రాత్రి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు.దోమ కుట్టడం వలన ఎక్కువగా ప్లాస్మోడియా ఫల్సిపారం, ప్లాస్మోడీయం వైవాక్స్ బారిన పడడం వలన చలి జ్వరం,రోజు విడిచి రోజు జ్వరం బారిన పడతారని ప్రజలు పరిసరాల్లో నీరు నిల్వలేకుండ చూసుకోవాలని, ప్రతీ వారానికి ఒకసారి పూల కుండిలలో, టైర్లలో చిన్న చిన్న పాత్రలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని కోరారు.దోమ తెరల వాడటం ఇంట్లోకి దోమలు రాకుండా కిటికీలకు జాలీలు బిగించుకోవాలని, పొడవు చేతుల చొక్కాలు ధరించాలని, తగు జాగ్రత్తలు పాటించాలని 2030వరకు ఇండియాను మలేరియా రహిత దేశంగా అవతరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరణ్,పిహెచ్ఎన్ చిన్న మౌనిక, జ్యోతి రజినీ విజయ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# 'భూ భారతి' తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ధరణి పాస్ బుక్స్ ను కృష్ణానదిలో వెయ్యాలి
- ప్రభుత్వ పథకాలను ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి కానీ అది జరగడం లేదు
- 'భూభారతి' చట్టంపై అవగాహన సదస్సులో
- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** భూ భారతి తో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, 'భూభారతి చట్టం 2025' రైతుల భూములకు రక్షణ కవచం లాంటిదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు అన్నారు.. నల్గొండ జిల్లా వేములపల్లి మండలం పరిధిలోని సల్కునూరు క్రాస్ రోడ్ వద్ద ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో మండల తహసిల్దార్ పుష్పలత ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'భూభారతి ఆర్ఓఆర్ చట్టం 2025 పై మండల రైతులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'భూభారతి ఆర్ఓఆర్ చట్టం 2025' ద్వారా రైతుల భూములకు రక్షణ కవచం లా ఉంటుందని అన్నారు. ఈ చట్టం ద్వారా భూములను కబ్జా చేయడానికి అవకాశం ఉండదు అన్నారు. ఈ భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. రైతులు తమ భూముల వివరాలను ఆన్లైన్లో చూసుకునే అవకాశం ఉందన్నారు. ధరణి ద్వారా భూ సమస్య వస్తే కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం ఉండేది కానీ ఈ భూభారతి చట్టం ద్వారా 90 శాతం తహసిల్దార్ వద్దనే పరిష్కారం చేసుకునే వెసులుబాటు ఉందన్నారు. లేదంటే ఆర్డీవో కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని అన్నారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ధరణి పట్టాదారు పాసుబుక్కులను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున కృష్ణానదిలో వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు విఫ్లమవుతున్నారని, సోషల్ మీడియా ద్వారానే అవగాహన కల్పించకుండా నేరుగా ప్రజలకు అర్థమయ్యే విధంగా అవగాహన కలిగే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు... ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శారద దేవి, డిప్యూటీ తహసిల్దార్ కోటేశ్వరి, ఆర్ఐ లు మహేందర్ రెడ్డి, స్పందన, వ్యవసాయ శాఖ అధికారులు నితిన్ నాయక్, మన్సూర్, సెక్రటరీలు నాగరాజు, రామ్ రెడ్డి, శ్రవణ్, రెవిన్యూ శాఖ సిబ్బంది, వివిధ గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, రైతులు, పోలీస్ సిబ్బంది తగరులు పాల్గొన్నారు...



